# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

2 ఆగస్టు 2024 | శుక్రవారం | పేజీలు : 8


## మహిళా శాసనసభ్యులను కించపరచడం సరికాదు

- పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి
- పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఆగస్ట్ 01): మిగతా 3లో

# స్వచ్ఛదనం- పచ్చదనంను

## విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వీసీలో మాట్లాడుతున్న సిఎస్ శాంతికుమారి.



కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్ ప్రతీక్ జైన్,తదితరులు.

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఆగస్టు 01):** స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం లో చేపట్టాల్సిన వివిధ అంశాలపై ఉన్నతాధికారుల తో కలిసి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆగస్టు 5వ తేదీ నుండి 9 వ తేదీ వరకు స్వచ్ఛద నం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చేపట్టే వివిధ అంశాలపై ముఖ్య కార్యదర్శి కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం పై అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. జిల్లాలో ఐదు రోజులపాటు వివిధ అంశాలను రోజువారిగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్ర మంలో భాగంగా స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహించి అందరిని భాగస్వాముల ను చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశు భ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నా రు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీ లు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్ స్టాప్‌లో పారిశుద్ధ పనులను చేపట్టిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిస్తూ మురుగు కాలువలు, నీరు నిలిచిన ప్రాం తాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా అధికారులు కృషి చేయాలి అన్నారు. నీరు నిలిచిపో యిన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ తగిన సంఖ్యలో వేసినట్లయితే దోమల వృద్ధిని నిరోధించవచ్చని ఆయన తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం పై విద్యా ర్థులకు వ్యాసరచన, పద్య గేయాలు పోటీలు నిర్వహి ంచి మొదటి, రెండవ బహుమతులను ఇచ్చి ప్రోత్స హించాలని డిఇఓ కు సూచించారు. వ్యక్తిగత మరు గుదొడ్ల నిర్మాణాలు చేపట్టుకునేందుకు ప్రోత్సహిం చాలని ఆయన అధికారులకు సూచించా రు.వన మహోత్సవం కింద గ్రామపంచాయతీలు, పట్టణ ప్రాంతాలలో పెద్ద మొత్తంలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం అనువైన స్థలాలను గుర్తించాల ని కలెక్టర్ సూచించారు. ఇంటి పరిసరాల్లో మొక్క లు నాటేందుకు ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున ఫలాలు ఇచ్చే మొక్కలు, మునగ , కరివేపాకు, మామిడి, ఉసిరి, దానిమ్మ తదితర ఇంటి అవసరాల కు ఉపయోగపడే మొక్కలను అందించాలని కలెక్టర్ తెలిపారు. కుక్కల బెడద ఉన్న ప్రాంతాలను గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలకై చర్యలు చేపట్టలన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుదీర్, డిఆర్ డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్ , పశు సంవర్ధక శాఖ అధికారి పూర్ణ చంద్ర రావు, ఆర్ అండ్ బి ఇంచార్జ్ ఇఇ శ్రీధర్ రెడ్డి, మెప్మా పిడి రవికుమార్, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పు

# చారిత్రాత్మకం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య



బీజేపీ నాయకులు అందె బాబాయ్య ఫైల్ ఫోటో

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 01) : ఎస్సీ వర్గీకరణపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య అన్నారు. గురువారం పాద్‌నగర్ పట్టణ కేంద్రంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా మంద కృష్ణ మాదిగ పోరాటం చేశారని, చివరగా కోట్లాది మంది దళితుల కల నెరవేరడం సంతోషకరమని ఆయన అన్నారు. 1997లోనే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా బీజేపీ తీర్మానం చేసిందని ఆయన గుర్తుచేశారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాజకీయ లబ్దికోసమే కాంగ్రెస్, బీఆర్ఎస్ లు మాయమాటలు చెప్పాయని, కానీ వర్గీకరణ చేయలేదన్నారు. ఎస్సీ వర్గీకరణను బీజేపీ పార్టీ భుజాన వేసుకుందని, మాదిగల సమస్యలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అర్థం చేసుకున్నారని అన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.

# తల్లి పాలు బిడ్డకు శ్రేష్ఠం

- ఈ నెల 7 వరకు తల్లి పాల వారోత్సవాలు



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ : టి.రఘు నాథ స్వామి

తల్లి పాల ప్రత్యేకత, ప్రయోజనాలు గురించి ప్రజలకు తెలియజేయడానికి ఏటా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు జరుపుకొంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఐ.ఏ.ఎస్ తెలిపారు.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 01): తల్లి పాల ప్రత్యేకత, ప్రయోజనాలు గురి ంచి ప్రజలకు తెలియ జేయడా నికి ఏటా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు మిగతా 3లో

# నీచ రాజకీయాలు మానుకొండి

### డిసిసి చల్లా నర్సింహ్మారెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(అగస్టు 01):తనకు అన్యాయం జరిగిందంటూ సబితా ఇంద్రారెడ్డి ,కేటీఆర్ ఆడపిల్లకి అన్యాయం జరిగిందంటూ గగో లు పెడుతున్న ఈ తరుణంలో ఇటువంటి నీచపు రాజకీయాలను మానుకోవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ చైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి అన్నారు. గురువారం బాలాపూర్ చౌరస్తాలో మీర్‌పేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్, సబితమ్మ దిష్టిబొమ్మను తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లా నర్సింహ్మా రెడ్డి మాట్లాడు తూ..కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి, కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనికీ అన్యాయం చేసిన సబితారెడ్డి కాంగ్రెస్ శ్రేణులు ఏమి అనకపోయినా కూడా,గుమ్మడి కాయ దొంగ ఎవరు అనగానే భుజాలు తడిమి చుసుకున్న సబితమ్మ ను వెనకేసుకొచ్చిన కేటీఆర్, ముఖ్యమంత్రిని ఏక వచనంతో సంభోదించిన కేటీఆర్ అసెంబ్లీ పద్ధతు లు అన్ని తెలిసి కూడా, ఈరోజు వారు ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్యం లో మన అసెంబ్లీ సాక్షి గా కించపరచడమే కాకుండా, ఆనాడు భట్టివిక్ర మార్కు సిఎల్పీ ఫ్లోర్‌గా ఉన్న సమయాన సబితమ్మ పార్టీ మారి నందున, భట్టి విక్రమార్కుకి దక్కాల్సిన లీడర్ ఆఫ్ అపోజిషన్ పోస్టును కేసీఆర్ తో కలిసి పోగొట్టినద న్నారు. ఈరోజు అసెంబ్లీ ఆవరణ లో మోసలి కన్నీరు కారుస్తూ తనకు అన్యాయం జరిగిందంటన్నారు. అప్పుడు ఒక ఇప్పుడు మరోల ప్రవర్తించడం మంచిదికాని అన్నారు. మిగతా 3లో

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, లక్ష్మారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి



దౌల్తాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 01): మండలం లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి లక్ష్మరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ కేటీఆర్ పిలుపుమేరకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కోట్ల మైపాల్ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని కోరారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకునే వరకు నిరాశన వ్యక్తం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోట్ల మైపాల్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు, మాజీ సర్పంచ్ శిరీష రమేష్, మాజీ ఎంపీటీసీలు శివమ్మ, శంకర్, సాయమ్మ, మద రప్ప, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, భీములు, మధుసూదన్ రెడ్డి, అశోక్, మంజులల్, బాల్ రాజ్, తోక ఆశప్ప, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ తప్పనిసరి

### ● తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి



మోమిన్ పేట మేజర్ న్యూస్ (ఆగస్టు 01): ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది సర్వ సాధారణమైన విషయమని మోమినిపేట తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి అన్నారు. గురువారం బదిలీపై వెళ్లిన ఆర్ఐ రాజుకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశంలో తాసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఆర్ఐ రాజు అన్ని తానై విధి నిర్వహణ సక్రమంగా చేస్తూ ఇటు సిబ్బంది తోటి ఆటో ప్రజల తోటి మచ్చలేని స్వచ్ఛమైన అధికారిగా పేరు తీసుకురావడం రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఉండటం సంతోషించదగ్గ విషయం అన్నారు. హైదరాబాదులో కలెక్టరేట్లో కూడా విధి నిర్వహణ సక్రమంగా పనిచేసే డిపార్ట్మెంట్లో మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆర్ఐ గోవర్ధన్ సర్వేయర్ రాందాస్ జగన్ సాయి మహేష్ అలవేలు చింటూ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### ● బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ అజయ్ యాదవ్



కల్వర్టు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ అజయ్ యాదవ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 01): బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ద్వారక నగర్ కల్వర్టు పనులకు నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. రూ.16 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేస్తే ఆ ప్రాంత ప్రజల రవాణా సౌకర్యం సులభంగా ఉంటుందని మేయర్ అజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ కమిషనర్ రామలింగం, డీఈ చిరంజీవి, కార్పొరేటర్లు కాటపల్లి లత రాంచంద్రారెడ్డి, సీస వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పొన్నం తరుణ్ గౌడ్, మాజీ ఎంపీటీసి శారద కిషన్ చారీ,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫక్కిర్ హరినాధ్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జి సమత యాదవ్, మోదుగు శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శాసనసభ్యులను కించపరచడం సరికాదు

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఆగస్ట్ 01): బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దహనానికి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ రహదారి పై పీర్జాదిగూడ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవ స్థానం ఉందని కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ... జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సిఎం వ్యాఖ్యలు కేవలం ఇద్దరు మహిళా ఎమ్మెల్యేల గురించి కాదని, తెలంగాణ మహిళలందర్నీ ఆయన అవమానించారని అన్నారు.మహిళలంటే కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిన్నచూపు ఇప్పుడు అందరికీ అర్థమైందని, తెలంగాణలోని మహిళలందరికీ సి ఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూధన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డీ, బాలరాజు, యాసారం శ్రీనివాస్, జగన్ రెడ్డి, జోగి రెడ్డి,కిరణ్,కైసర్,మల్లం వెంకటేష్ గౌడ్,శ్యామల నర్సింహా,శంకర్ రావు, కళ్యాణి, ఇందిరా, మల్లిక, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.



సీఎం దిష్టిబొమ్మను చేతపట్టిన బిఆర్ఎస్ నేతలు

# తల్లి పాలు బిడ్డకు శ్రేష్ఠం

మొదటిపేజీ తరువాయి...

అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు జరుపుకొంటున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) రాధికా గుప్తా ఐ.ఏ.ఎస్. తెలిపారు.జిల్లాలోని మున్సిపల్,మండల, గ్రామాల వార్డు స్థాయిలలో తల్లిపాల విశిష్టతను విస్తృత స్థాయిలో దాని వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... నవజాత శిశువులకు తల్లి పాలే అమృతంతో సమానం. ఆ పాలలో బిడ్డకు సరిపడే పోషకాలు, వ్యాధి నిరోధక ఉంటాయి.. పిల్లలు శరీరక, సర్వతోముఖ అభివృద్ధికి ఉపయోగపడతాయి. శిశువు పుట్టిన అరగంట నుంచి గంటలోపు మొదటిసారి తల్లిపాలు ఇవ్వాలి. మొదటి మూడు రోజులు బిడ్డకు కొలొస్ట్రమ్ ఇవ్వాలి. మొదట వచ్చే పసుపు కొలొస్ట్రమ్ శిశువుకు తొలి టీకాగ పనిచేస్తుంది.కొలొస్టం లు భవిష్యత్తులో దీర్ఘకాలిక వ్యాధులను నివారిస్తుంది. శిశువు పొట్టను శుభ్రంగా ఉంచుతుంది. 6 నెలలు వయస్సు వరకు తల్లి పాలు మాత్రమే తాగించాలి,(డాక్టర్ ఇచ్చిన మందులు తప్ప) వేసవిలో నీళ్లు తాగాల్సిన అవసరం లేదు. తల్లి పాలు కాకుండా పటిక, తేనె, చక్కెర నీరు, ఆవుపాలు, పొడిపాలు ఇవ్వకూడదని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొన్నారు. ఆరు నెలలు వయస్సు తర్వాత తల్లి పాలతో పాటు కాంప్లిమెంటరీ-వీనింగ్ సాఫ్టుడ్ను ప్రారంభించాలి. బిడ్డకు రెండు సంవత్సరాల వయస్సు తర్వాత కూడా తల్లి పాలను తాగించాలి. ఇది పిల్లల మేధస్సు స్థాయిని పెంచుతుంది. సరిగ్గా తల్లి పాలు పడితే త్వరగా గర్భందాల్చదు. ఇది సహజ కుటుంబనియంత్రణ లాంటిది. రొమ్ము క్యాన్సర్,గర్భాశయం క్యాన్సర్లు రావు.

**ఆ మూడు రోజులు ముఖ్యం**

ప్రసవమైన మూడు రోజులు తల్లిపాలు ఇవ్వకూడదు అనేది మూఢనమ్మకం. ఈ మురుగు పాల తాగించడం వల్ల వ్యాధినిరోధక శక్తితో పాటు, శిశువు కడుపు శుభ్రంగా మారుతుంది. తల్లి పాలు ఆరు నెలలు సరిపోవడం లేదు అనేది అపోహ మాత్రమే. కుటుంబంలో తల్లి మానసికంగా సరిగా లేక పోవడం. బీజీగా ఉన్న మహిళలు, బహిరంగప్రదేశంలో తల్లి పాలు ఇచ్చే సౌకర్యాం లేక పోవడం వల్ల తల్లులు పొడి పాలు, సీసా పాలకు మారుతున్నారు. సిజేరియన్ చేయించుకున్న తల్లులు, మొదటి ప్రసవం, మైనర్ వయస్సులోనే ప్రవసం కావడం వంటి కారణాలతో తల్లిపాలు సరిపోవడం లేదని తెలుస్తోంది. ఇలాంటి వారికి కూడా తల్లి పాలు పుష్కలంగా ఉంటాయి.



తల్లి పాల వారోత్సవాలు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**జాగ్రత్తలు తీసుకుంటే మంచిది: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా:టి.రఘు నాథ స్వామి**

ప్రసవానికి ముందు కొలొస్ట్రమ్ గురించి తల్లికి తెలియజేయాలి. ప్రసవం తర్వాత ఆసుపత్రినుంచి బయలుదేరే ముందు ఆమెవిజయవంతంగా పాలివ్వగలను అని ధైర్యంఇవ్వాలి. ఆమె పౌష్టికాహారం తీసుకోవాలి. తల్లి ఉద్యోగిని అయితే బిడ్డకు పాలు ఇవ్వడానికి కార్యాలయంలో అనువైన ప్రదేశం ఏర్పాటు చేయాలి. డబ్బా పాలవల్ల కలిగే అనర్థాలపై తల్లులకు అవగాహన కల్పించాలి. తల్లీబిడ్డల రక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యశాఖాధికారులకు సహకరించాల్సిఉంటుంది.

**పోస్టర్ ఆవిష్కరణ:** 2024 ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఐ.ఏ.ఎస సమక్షంలో తల్లిపాల ప్రాముఖ్యతను చాటే పోస్టర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్:టి. రఘునాథ స్వామి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, జిల్లాకు సంబంధించిన సిడిపివోలు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకుడు తోలు వెంకటయ్య

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 1): ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకుడు తోలు వెంకటయ్య గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం ఎదురు చూస్తున్న మాదిగ సోదరులకు సుప్రీం తీర్పుతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. గత ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారని తెలిపారు. ఆనాడు ఇందిరాగాంధీ హరిజన, గిరిజన అనే నినాదంతో ఎస్సీ, ఎస్టీల పట్ల కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని దేశవ్యాప్తంగా సంచలనం చేయడమే నిదర్శనం అన్నారు. అంబేద్కర్, దళిత సంఘాలు అన్నీ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తూ వర్గీకరణకు సహకరించాలని కోరారు.

## నీచ రాజకీయాలు మానుకొండి

*మొదటిపేజీ తరువాయి...* ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా బాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్దిల మౌనిక శ్రీశైలం, కార్పొరేటర్ బైగల బాలమణి, ఎక్స్ సర్పంచ్ పాండు గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ సిద్దేశ్వర చారి, కార్పొరేటర్ పద్మ భాస్కర్ రెడ్డి, మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు పద్మ, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ పద్మా రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కీసర యాదిరెడ్డి, మహేశ్వరం కాంగ్రెస్ యూత్ జనరల్ సెక్రెటరీ ఆలా శ్రీనివాసరెడ్డి, ఫోర్త్ వార్డ్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పైల శేఖర్ రెడ్డి, 38 వార్డ్ ఇంచార్జ్ సైదులు యాదవ్, సొంటి వెంకటేష్, పారశురాం,రవీందర్ చారి,సురేష్ సుభాష్ రెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు శుభసూచకం

### ● మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశం



కుల్కచర్ల, మేజర్ న్యూస్(ఆగస్టు01):ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించి న్యాయం చేసినందుకు ధర్మాసనానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతు తెలుపుతున్నట్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశం తెలిపారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఆమోదించడానికి ప్రయత్నించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.ఎన్నో సంవత్సరాల కల సహకార 30 సంవత్సరాల పోరాటాల ఫలితం ఎన్నో ప్రాణ త్యాగాల ఫలితంగా సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ పై తీర్పు రావడం ఎస్సీ వర్గాలకు శుభాసూచికమని తెలిపారు.ఇతర కులాలు పోటీ పడకుండాసమిష్టిగా కృషిచేసి విజయవంతం చేద్దామని అయినాపిలుపునిచ్చారు.మొత్తం మీద ఎస్సీ వర్గీకరణకు కావడం నిజంగా చాలా సంతోషకరమైనదినంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**DOCUMENT MISSING**

I SYED KHADER ALI S/o SYED KHAJA, aged about 64 years, Occ: Business, R/o H.No.2-47, Athvelly Village, Medchal Mandal, Medchal - Malkajgiri District, T.S. that I have lost my Original Regd. Sale Deed Doct.No.367/2000 which i issued Medchal, while Traveling by bike from Athvelly to Medchal Check post, one month back. Inspite of my best efforts I am unable to trace it and it is lost beyond recovery. if anybody-found plase

**Contact : 9959296791**

# భాషా పండితుల బాధలు తీర్చిన ప్రభుత్వం

● ముఖ్యమంత్రికి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం రుణపడి ఉంటుంది ● ఎల్‌బి స్టేడియంలో సీఎం సన్మానంకు అందరూ సకాలంలో హాజరవుదాం ● ఆర్ యు పిపిటి ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మన ఊరి వెంకటేశ్వర్లు



కోటపల్లి,మేజర్‌న్యూస్ (ఆగస్టు 01): ఆగస్టు రెండవ తేదీ (నేడు) శుక్రవారం ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి కి సన్మాన సభను ఏర్పాటు చేసిన సన్మాన సభను వికారాబాద్ జిల్లా భాషా ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆర్ యు పి పి టి ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మానుపురి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎజాస్ అహ్మద్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1983 నుండి 2004 వరకు దాదాపు నాలుగు దశాబ్దాలుగా భాషా పండితులు పోస్టుల అప్ గ్రేడేషన్ కొరకు ఎదురుచూస్తూ చాలామంది సర్వీసు నుండి రిటైర్ కూడా కావడం జరిగింది. మరికొందరు కీర్తిశేషులు కూడా అయ్యారు. అనేక ప్రభుత్వాలు మారినా... పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కలలు సాకారం అవుతాయని భాషా పండితులు నమ్మిన లాభం లేకపోయింది . గత ప్రభుత్వం జీవోలు ఇచ్చినట్టే ఇచ్చి భాష పండితులను మోసం చేసింది. సోదర ఉపాధ్యాయులతో పోస్టులు పంచుకోండి అని కొర్రిపెట్టడంతో భాషా పండితులందరి అండతో ఆర్యుపిటిఎస్ పోరాటం చేయగా సర్వీస్ రూల్స్ మార్చుతూ అప్ గ్రేడేషన్ పోస్టులకు కేవలం భాషా పండితులే అర్హులని తీర్పు రావడం జరిగింది. చివరికి పండితులు సుప్రీంకోర్టుకు వెళ్లాల్సి రావడం, అక్కడ కూడా ఇతర ఉపాధ్యాయులు వేసిన కేసును డిస్మిస్ చేస్తూ పండితులకు అనుకూలంగా తీర్పు రావడంతో రాష్ట్రంలో మళ్లీ తిరకాసు ఏమైనా ఉంటుందా అని ఊహించని పండితులు లేరంటే అతిశయోక్తి కాదు. టెట్ కేసులో కూడా పండితులు ఆర్యుపిపి టీఎస్ తరఫున కోర్టు మెట్లు ఎక్కగా పండితులకు మినహాయింపునిస్తూ తీర్పు రావడంతో చివరికి భాషా పండితుల బాధలు గతం నుంచి చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులను పిలిపించుకుని భాషా పండితుల ఫైలులో రూల్స్ ను అనుసరించి ముందుకు పొమ్మని గట్టిగా చెప్పడంతో నాలుగు దశాబ్దాల పండితుల కల నిజమయింది. పండితులు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాల భాషా పండితుల కల సహకారమైన అద్భుత క్షణాలను అందరం కలిసి సీఎం గారి సమక్షంలో పంచుకుందాం. ఆగస్టు రెండున ప్రభుత్వం నిర్వహిస్తున్న సభకు జిల్లా నుండి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో జిల్లాలోని భాషా పండితులు అందరం పెద్ద ఎత్తున కదలి వచ్చి దశాబ్దాల కలను సాకారం చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుకుందాం. సభ విజయవంతం చేద్దామన్నారు. పదోన్నతి పొందిన ప్రతి భాషా పండితులు, పండితురాలు తమ ఐ.డి కార్డు లను వెంట తీసుకొని ప్రభుత్వం కేటాయించిన బస్సులోనే రావాలని కోరారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 01)ః
దోమ మండల పరిధిలోని గుముడాల్ గ్రామానికి చెందిన దాదాపు 110 సంవత్సరాలు గల చిన్న మల్లి మల్లప్ప బుధవారం నాడు మృతిచెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ పెద్దలు పట్లోల్ల ప్రభాకర్ రెడ్డి గురువారం అంత్యక్రియలకు రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామ్ నర్సింహారెడ్డి, జన్మండ్ల జయపాల్ రెడ్డి, వేపూరి పెద్ద అంజలయ్య, బూపతుల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరణ



నూతన ప్రిన్సిపల్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 01)ః దోమ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపల్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మంజుల ఇటీవల నిర్వహించిన బదిలీలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మొగలిగిద్ద కు బదిలీపై వెళ్లారు. నూతన ప్రిన్సిపల్‌గా రూపలక్ష్మి గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లినటువంటి మంజుల కి వీడ్కోలు మరియు నూతనంగా కళాశాలకు విచ్చేసిన రూప లక్ష్మికి కళాశాల అధ్యాపకులు విద్యార్థులు సన్మానించి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో నూతన ప్రిన్సిపల్ రూప లక్ష్మి మాట్లాడుతూ... విద్యార్థి చక్కని క్రమశిక్షణ, నడవడికతో విద్యను అభ్యసించినట్లయితే ఉన్నత శిఖరాలు చేరుకుంటారని ఆమె తెలిపారు.

# స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

● మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్ ● అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు, చెప్పుల పంపిణీ





స్వచ్ఛంద సంస్థ కిట్టు ను అందజేస్తున్న ఎంఈఓ.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 01)ఃస్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి అహ్మద్ అన్నారు. చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్, బంగ్రంపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కిట్స్ బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు పంపిణీ చేయడం జరిగింది. గురువారం చౌడాపూరు మండల పరిధిలోని మరికల్, బంగ్రంపల్లి గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రీన్ సోల్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా కిట్స్ (బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ఎంఈఓ హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం చాలా సంతోషం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాభివృద్ధికి తమ వంతుగా సేవా చేయడం సంతోషమన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు కిట్స్ బ్యాగులు, మ్యట్లు, చెప్పులు పంపిణీ చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, జీ హెచ్ స్వర్వమంగళం, ప్రధానోపాధ్యాయులు నారాయణ, సత్యనారాయణ, ఉపాధ్యాయులు మంజులా, అపర్ణ, అయూబ్ ఖాన్, సీఆర్పి విజయ్, సంస్థ కో ఆర్డినేటర్ రవి, ఉపాధ్యాయులు , గ్రామస్థులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మాసనానికి ప్రత్యేక ధన్యవాదాలు

● దోమ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాలెటి వెంకన్న



దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 01)ః ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితం ఎన్నో ప్రాణ త్యాగాల కృషి ఎస్సీ వర్గీకరణ విజయవంతం కావడం సంతోషకరం ఉందని దోమ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాలెటి వెంకన్న అన్నారు. ముఖ్యంగా మందకృష్ణ మాదిగకు మంత్రులకు ఇప్పుడున్న ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించిన ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు.

# పోచారం మున్సిపాలిటీలోని పలు వార్డులలో బోనాల పండుగ ఏర్పాట్లు పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఆలయాల వద్ద బోనాల పండుగ ఏర్పాట్లు పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.



సీసీ రోడ్డు ప్యాచుల పనులు పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 01) :
పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో ఈ ఆదివారం బోనాల పండుగ సందర్భంగా ఆలయల వద్ద ఏర్పాట్లను గురువారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పరిశీలించారు. ఈ నెల 4న ఆదివారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ, యంనంపేట్, రాజీవ్ గృహకల్ప కాలనీ, నారపల్లి, పోచారంలో బోనాల పండుగ సందర్భంగా ఆయా వార్డులోని అమ్మవార్ల ఆలయాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ మేరకు చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా సీసీ రోడ్డు ప్యాచులు, వీది దీపాలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కావాల్సిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన రెడ్డి, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, రాంసింగ్ నాయక్, కిషన్ నాయక్, జితేందర్ నాయక్, అల్వాల వెంకటేష్, సదానందం, శ్రీనివాసు, గుగులోత్ గోవింద్ నాయక్, ప్రశాంత్ నాయక్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి గ్రామానికి పెద్ద దేవతా

● దోమ జెడ్పీటీసీ నాగిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 01)ః బొడ్రాయి గ్రామానికి పెద్ద దేవతా అని దోమ మాజీ జెడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి అన్నారు. గురువారం దోమ మండలపరిధిలో ని బడెంపల్లి గ్రామంలో జరిగిన బొడ్రాయి ఉరడమ్మ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో స్థానిక మాజీ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె. రాజిరెడ్డి దిర్సంపల్లి ఎంపీటీసీ నవాబ్రెడ్డి,స్థానిక మాజీ సర్పంచ్ కవితా శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీ సుజనా దమోద ర్ రెడ్డి,స్థానిక నాయకులతో కలిసి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా గ్రామదేవతలు ప్రజలకు రక్షణ లాగా అని గ్రామ దేవతలను పూజిస్తే ఆరోగ్యం సుఖ సంతోషాలు ఉంటాయని సర్పంచుల సంగం నాయకులు రాజిరెడ్డి అన్నారు.నిర్వాహకులు శాలువా లతో సున్మనిచారు.ఈ కార్యక్రమంలో సలీం,మహేష్,శేకర్ గ్రామ పెద్దలు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడు రెడ్డిశెట్టికి జేజేలు

## ఊరంత డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ జన్మదిన వేడుక



జవహర్ నగర్, మేజర్న్యూస్ః ప్రజా సేవకుడు, ప్రజానాయకుడు నిత్యం ప్రజలతో మమేకమయ్యే జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముందుగా చంద్రపురి కాలనీలోని సాయిబాబా ఆలయంలో బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు రెడ్డిశెట్టి శ్రీనివాస్. బాలాజీనగర్ మోహన్రావు కాలనీలోని ఆయన నివాసం వద్ద జరిగిని వేడుకలకు పట్టణ మేయర్ దొంతగాని శాంతికోటేష్గౌడ్, కార్పోరేటర్లు, మాజీ ప్రజాప్రతిని ధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, పార్టీల మహిళామణులు, కార్యకర్తలు, దివ్యాంగులు, అభిమానులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో విచ్చేసి డిప్యూటీ మేయర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డప్పుచప్పుళ్ళతో గజమాలలను ఉరేగింపుగా తీసుకవచ్చారు. రెడ్డిశెట్టి శ్రీనివాస్తో కేక్ కట్ చేయించి, గజమాలలు వేసి, శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలతో పాటు, వివిధ కాలనీల్లో మొక్కల పంపిణి చేశారు. సంతోష్నగర్లోని మైసమ్మ ఆలయం వద్ద మొక్కలు నాటారు.





ఈకార్యక్రమంలో కార్పోరేటర్లు పానుగంటి బాబు, ఎడ్ల శ్రీనివాస్రెడ్డి, గొడుగు వేణు, నవీన్, పల్లపు రవి, కుతాడి సాయి, గండి రాంచందర్, సంగారెడ్డి శారధమనోధర్రెడ్డి, బల్లి రోజాశ్రీనివాస్, ప్రెమలశ్రీనివాస్, మేక లలితయాదవ్, అలిగిరి చిత్రసుబ్రహ్మణ్యం, కోఆప్షన్ సభ్యులు మహ్మద్ ఫారుఖ్, మాజీ ఎంపీటీసీ రంగుల సతీష్, మాజీ వార్డు సభ్యులు రంగుల హరి, నాయకులు వంగూరు శ్రీనివాస్, రమేష్చారి, కూటికంటి వెంకటేష్గౌడ్, మూల సోమయ్యగౌడ్, సింగన్న బాలరాజ్, సాదిక్, రమేష్చారి,చందర్రావు, పూజారి రాజు, శిల్పి సత్యానారయణ, వీరభాస్కర్రావు, నాగరాజు, అభిమానులు ,ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీమ్ కోర్ట్ తీర్పునిచ్చినందుకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దేశ రాజధాని ఢిల్లీలో సుప్రీంకోర్టు లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణను సమర్థిస్తూ తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు సంబరాలు నిర్వహించుకున్నారు. పార్సిగుట్ట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో డప్పు మల్లికార్జున్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మందకృష్ణమాదిగ నాయక త్వంలో 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని విశధీకరించి వర్గీకరణ పోరాటం న్యాయమైనదని సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పునివ్వడంతో భారతదేశంలోని రాష్ట్రాల్లో మాదిగల మరియు ఉపకులాల, ప్రజలు, ఎమ్మార్పీఎస్, ఉద్యమం మందకృష్ణమాదిగ చేస్తున్న ఉద్యమాన్ని గుర్తించి, గౌరవించి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఎమ్మార్పీఎస్ ఉద్యమఫలితాన్ని అందించిన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి మనసారా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా కు భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డికి అలాగే బీజేపీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని 30 సంవత్సరాలుగా గ్రామ గ్రామాన మాదిగ ఉపకులాల ప్రజలను ఏకం చేసి, ఢిల్లీ నడిబొడ్డున దండోరా మోగించి, అలుపెరుగని పోరాటం చేసి, సుప్రీంకోర్టు ద్వారా న్యాయ ఫలితాన్ని అందించిన మందకృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పున మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆెఎఫ్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ, టి.వి. నరసింహారావు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వి.ఎస్. రాజు మాదిగ, వేల్పుల విష్ణు మాదిగ, నలిమెల విజయరావు మాదిగ, టి.వి. వాసు మాదిగ మునిరాతి అరుణ్ మాదిగ, తుమ్మల శివప్రసాద్ మాదిగ, కొండ పల్లి శివ మాదిగ, దేవేందర్ మాదిగ, కొప్పుల సాయికుమార్ మాదిగ, డప్పు మహేష్ మాదిగ, రఘు మాదిగ, మురళీధర్ మాదిగ, డ్రైవర్ బాబు మాదిగ, పేర్ల బాబు మాదిగ, మల్లేష్ మాదిగ, రాజారపు ప్రవీణ్ మాదిగ, వనమాల శ్రీనివాస్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## 'చీకటి కడుపు చీల్చి బయటపడినట్టి వెలుతురు పాప సినారె'-ఓలేటి

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ఃసాంస్కృతికబంధు సారిపల్లి కొండలరావు ,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో డా.సి.నారాయణరెడ్డి సాహితీపురస్కారాన్ని ప్రముఖసాహితీవేత్త డా.ఓలేటి పార్వతీశంకు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి (ముఖ్యఅతిథి), రిటైర్డ్ ఐఏఎస్ కేవీరమణాచారి(సభాధ్యక్షత),సీఎల్ఎన్గాంధి, శైలజామిత్ర (రచయిత్రి) అతిథులుగా హాజరయ్యారు. సినారె 93వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది. తన నాన్నగారు శశాంకతో నారాయణరెడ్డికి ఉన్న అనుబంధాన్ని ,తన చిన్ననాటి విషయాలను గుర్తుచేసుకున్నారు ఓలేటి. 'నయాజమానా' రచన రాసి సినారెకు సమకాలికుడిగా శశాంక ఉన్నారని అన్నారు. సినారెకు క్లాస్రూమ్లో శశాంక విద్యార్థిగా ఉన్న సందర్భాల్ని వివరించారు ఓలేటి. ఆదర్శనగర్లో ఉన్నప్పుడు శశాంక రాసిన చివరి పుస్తకాన్ని అంకితం తీసుకునేందుకు దిగాల్సిన ఫోటో కోసం (మోండామార్కెట్ పవన్ స్టూడియో)సినారె వచ్చిన తీరును వివరించారు.'శశాంక కొడుకు'గా తనను గుర్తించి సినారె అనేక సభల్లో తనను వక్తగా పరిచయం చేసాడని అనేక అవకాశాలు తనకు ఇచ్చారని ,సినారె సృష్టించిన మేథో సంపద పరిణిత వాణిలో కూడా తనకు అవకాశం ఇచ్చారని ఓలేటి పేర్కొన్నారు.'జూనియర్సినారె'గా తనకు గుర్తింపు వచ్చేలా ఎదిగే అవకాశం తనకు రావడం అదృష్టమని ఓలేటి పేర్కొన్నారు.తన బంగారుప్రాయం 25వ పుట్టిన రోజు పై సినారె కవిత రాసాడని ఆ కవితను విన్పించాడు ఓలేటి.' నేను



జన్మించి ఒక లిప్తయే గాని..'కవితను విన్పించాడు ఓలేటి. 'కాలాబ్దిలో 25యేళ్ళురాలిపడటం చిత్రమని' సినారె పేర్కొన్నారని అన్నారు.'చీకటి కడుపు చీల్చి బయటపడినట్టి వెలుతురు పాప నేను'-అని సినారె పేర్కొన్నారని ఓలేటి రాగయుక్తంగా పాడి విన్పించారు. సినారె మరణశయప్ప ఉన్నప్పుడు తానుభావోద్వేగానికి గురయ్యాయనని 'నడిచే ఆ కలము ఇప్పుడు నిదురపోతున్నది...'అనే గేయాన్ని ఓలేటి పాడారు.'సినారె ఇంటిపేరు చైతన్యం తనవంతా లావణ్యం..'అని ఓలేటి కీర్తించారు. ఎందరో తొలినాటి పద్య కవులను కీర్తించిన సినారె ,గేయకవిగా స్వర్గానికి వె ళ్ళిఇక కీర్తించాల్సింది సరస్వతి సమర్చనే అని ఓలేటి పేర్కొన్నారు. తన భావోద్వేగాన్ని వివరించారు.తనకుసినారె పురస్కారం రావడం పట్ల ఓలేటి హర్షం వ్యక్తం చేసారు.కిన్నెర, వంశీ సంస్థలతో పాటు పలువురు సాహితీదిగ్గజాలు, నగరంలోని పలు కళాసంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రేడియో, దూరదర్శన్ పూర్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఈ సభలో పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుపై అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ పాలాభిషేకం



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఎస్సి వర్గీకరణపై సుప్రీంకోర్టు విస్తృఎత ధర్మాసనం అనుకూలంగా తీర్పును వెలువరించిన శుభసందర్భంగా గురువారం ఎల్లారెడ్డిగూడ అంబేడ్కర్ నగర్ లో అంబేడ్కర్ విగ్రహానికి బీజేపీ సీనియర్ నేతలు బంగారు ప్రశాంత్, కైలాష్ నాథ్ మార్తాండ్ పాలాభిషేకం నిర్వహించారు. ఎస్సీల చిరకాలస్వప్నం నెరవేరిందని, బీజేపీ అధికారంలో ఉండగా ఇలాంటి తీర్పురావడం సంతోషదాయకమని పేర్కొన్నారు. నేతలు ఎ.ప్రశాంత్, చింతల శివ, సోమవారం సుధీర్, నాగిళ్ళ ఉదయ్, దేశ్పాడ చంద్రశేఖర్, నర్సింహస్వామి, గుడేపు భాస్కర్ పాల్గొన్నారు.

## బాలామృతం బాలలకు దివ్య ఔషధం

### అంగన్వాడి సెంటర్ ఆకస్మిక సందర్శన

### కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందించే బాలామృాఎతం బాలలకు దివ్య ఔషధం అని హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ అన్నారు. గురువారం డివిజన్లోని భగీఖానా బస్తీలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహార పదార్థాలను, గుడ్లను పరిశీలించి టీచర్లతో మాట్లాడారు. పిల్లల తల్లులను సౌకర్యాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పౌష్టికారాన్ని పిల్లలకు సమయానికి అందేలా చూడాలని, సెంటర్ను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. సమయపాలన పాటించాలని టీచర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు నాయకులు పూర్ణచందర్, జోసఫ్ ,నదీమ్, జగదీష్, బస్తివాసులు ఆంటోనీ, పిల్లే తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన టీఎమ్మార్పీఎస్ నేతలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఎంతో సంతోషాన్నిచ్చిందని టీఎమ్మార్పీఎస్ యువజన విభాగం అధ్యక్షుడు నల్ల శివ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ధర్మాసనంలోని ఆరుగురు జడ్జీలు వర్గీకరణ సరైనదేనని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పంజగుట్ట ప్రతాప్నగర్ బస్తీలో ఆయన అంబద్కెర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నల్ల శివ మాట్లాడుతూ ఇదే అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డి స్పందించిన తీరు అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో దేశంలో తొలిసారిగా ఏబీసీడీ వర్గీకరణ అమలు చేసే బాధ్యతను తీసుకుంటామని చెప్పడం, ఉద్యోగ నోటిఫికేషన్లలో ఆర్డినెన్స్తో న్యాయం చేస్తామని చెప్పడం హర్షించదగ్గ విషయమని అన్నారు. దీని వల్ల ఎంతో మందికి మేలు జరుగుతుందని ఎస్సీల్లో కూడా అణగారిని వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రజినీకాంత్, సురేష్, యాకరి గణేష్, రాము, రమేష్, నరహరి, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు

- సీఎం,మంత్రులు క్షమాపణ చెప్పాలి
- మహిళలను అవమానపరచడం సిగ్గుచేటు
- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్వర్ రెడ్డి


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

పూడూరు మేజర్ న్యూస్ (ఆగస్టు 01)ః
అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అహంకారంతో మహిళల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరైన విధానం కాదని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరిశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా అసెంబ్లీలో సబితా ఇంద్రారెడ్డిని అగౌరపరిచేలా మాట్లాడటం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నిండు సభలో మహిళల పట్ల వారికున్న గౌరవాన్ని ప్రజలంతా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చేసిన అభ్యంతరకర మాటలకు బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మొండి వైఖరి సరైన విధానం కాదని ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రామ చందర్, నాయకులు బసవరాజ్ గౌడ్, పేట శేఖర్, విజయకుమార్, శ్రీనివాస్, మునీర్, అనిల్, ప్రవీణ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వలేదని తల్లిని కొట్టిన కొడుకు

- తాండూరు మండలం కరన్ కోట్ గ్రామంలో ఘటన
- కేసు నమోదు చేసిన పోలీసులు


ఎస్ఐ విఠల్ రెడ్డి

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 01)ః మద్యానికి బానిసైన ఓ వ్యక్తి కన్న తల్లిని చితకబాదాడు. ఈ సంఘటన తాండూరు మం డలం కరన్ కోట్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. కరన్కోట్ ఎస్ఐ విఠల్రెడ్డి కథనం ప్రకారం... తాండూరు మండలం కరన్కోట్ గ్రామంలోని లెబర్ కాలనీకి చెందిన బంగారుపల్లి వడ్డెలక్ష్మీ. – కూలీ పనులు చేస్తూ జీవిస్తోంది. తన కొడుకు బంగారుపల్లి కృష్ణ. కూలీ పనులు చేస్తు న్నాడు. గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు . గురువారం ఉదయం మద్యం తాగడానికి రూ.500 డబ్బులు ఇవ్వలని తల్లి లక్ష్మీని కొడుకు కృష్ణ అడిగారు. దీంతో ఆమె వద్ద ఉన్న రూ.100 ఇచ్చింది . దీంతో కృష్ణ మద్యం తాగి ఇంటికి వచ్చాడు. మళ్లి మద్యం తాగడానికి రూ.200 డబ్బులు ఇవ్వాలని తల్లి లక్ష్మీని వేధించసాగాడు. తన వద్ద లేవని తల్లి చెప్పింది. తల్లి ఎంత చెప్పిన కృష్ణ వినలేదు. మద్యం మత్తులో ఉన్న కృష్ణ మద్యానికి డబ్బులు ఇవ్వాలని తల్లి లక్ష్మీపై చేతులతో కొట్టాడు. కొడుకు నుంచి తప్పించుకొని వేళ్తున్నన ఆమెను ఓ కల్లుదుకాణం వద్ద అడ్డగించి కిందప డేశాడు. తల్లిని పిడుగుద్దులు గుద్దుతు, బూతులు తిట్టాడు. స్థానిక మహిళలు వచ్చి విడిపించారు. తల్లి లక్ష్మీ వెంటనే గౌతపూర్ సమీపంలో ఉన్న కరన్కోట్ పోలీస్ స్టేషన్కు చేరుకొని కొడుకు కృష్ణపై ఫిర్యాదు చేసింది. దీంతో తల్లి ఫిర్యాదు మేరకు కొడుకు కృష్ణపై కరన్కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి కేసు నమోదు చేశారు. అయితే మద్యానికి డబ్బులు ఇవ్వకపోవడంతో తల్లిపై దాడి చేసిన ఘటనపై సోషల్ మీడియాలో వైరల్గా మారింది.

# సబితా ఇంద్రారెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలి

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 01)ః అసెంబ్లీలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని అవమానించినట్లు మాట్లాడినసీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ దేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ ప్రధాన రహదారిపై బైఠాయించి శాంతియు తంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావం టూ, ముంచుతారంటూ... జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ఖండిస్తూ మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,యాత్రా గౌడ్, చంద్రమౌళి, మండల యూత్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,పోట్లూరి మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి రైతు రుణమాఫీయే నిదర్శనం

- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేది కాంగ్రెస్ పార్టీ
- పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ

బ్లాక్ టూ అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 01)ఃతెలంగాణ లో రెండో విడత రైతు రుణ మాఫీ నిధులను విడుదల చేశారని.రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న శ్రద్ధకు చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ టూ అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షన్నర లోపు రుణాలను లబ్దిదారుల ఖాతాలకు జమ చేశారని వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపిస్తూ, లక్షల మంది రైతుల ఇళ్లల్లో, సంతోషానికి కారణమయ్యారన్నారు. మూడు దఫాలుగా లక్ష,లక్షన్నర,రెండు లక్షల రుణాలను మాఫీ దేశంలో ఏ రాష్ట్రాల్లో ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ చేసిన చరిత్ర లేదన్నారు. ఆగస్టు నాటికి రూ.2 లక్షల లోపు రైతు రుణాలను మాఫీ చేస్తామని ఎన్నికలకు ముందు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని రైతు రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇప్పటికే రూ.లక్ష లోపు, రూ.1.50 లక్షల లోపు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తూ లబ్దిదారుల ఖాతాలకు నగదు జమ చేయడం జరిగిందని ఆగస్టు చివరి నాటికి మొత్తం రూ.2 లక్షల రుణమాఫీ పూర్తవుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డికి పరిగి నియోజకవర్గ రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

# ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి


ఎంపిఓను సన్మానిస్తున్న దృశ్యం.

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఆగస్టు 01)ః
మండలంలోని చెన్నకేశవ ఫంక్షన్ హాల్‌లో దౌల్తాబాద్ ఎంపీవో రవీందర్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు పంచాయతీ సెక్రటరీలు దంపతులను పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ ఈ సందర్భంగా అధికారులు మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతు ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి కానీ మీ సేవలు చిరస్మణియంగా నిలిచిపోతాయన్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. మండలాన్ని అభివృద్ధి పథంగా నడిపే నడిపేందుకు అహర్నిశలు పనిచేశా రు అని అన్నారు. విధుల పట్ల నిబద్ధతతో పనిచేశారు అని అందరితో స్నేహభావం గా ఉంటూ విధులు నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ శంకర్ నాయక్ మాజీ పటేల్ ఎంపీపీ విజయ్ కుమార్ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ నర్సిం భాను కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్రావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ సర్పంచ్ శిరీష రమేష్ భీములు నరోత్తం రెడ్డి ఏ మల్లేశం మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప తహసిల్దార్ విజయ్ కుమార్ ఎంపీడీవో విజయలక్ష్మి వివిధ మండల అధికారులు మాజీ సర్పంచ్ లు పంచాయతీ సెక్రెటరీ లు మాజీ ఎంపిటిసి లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రులు క్షమాపణ చెప్పాలి

- బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి


నిరసనలో మాట్లాడుతున్న పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 01)ః
అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అహంకారంతో మహిళల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరైన విధానం కాదని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా అసెంబ్లీలో సబితా ఇంద్రారెడ్డిని అగౌరపరిచేలా మాట్లాడటం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నిండు సభలో మహిళల పట్ల వారికున్న గౌరవాన్ని ప్రజలంతా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చేసిన అభ్యంతరకర మాటలకు బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మొండి వైఖరి సరైన విధానం కాదని ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్‌ల బదిలీ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 01)ః జిల్లా పరిధిలో ఉన్న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ అధికారులు బదిలీ అయ్యా రు. శంషాబాద్‌ప్రణయ్ కుమార్ మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా సూపరింటెండె ంట్‌గా బాధ్యతలు చేపట్టను న్నారు. అదేవిధంగా ఉప్పల్ ఎస్ఆర్ఓ సురేందర్ కుత్బుల్లాపూర్‌కు, రంగారెడ్డి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ సతీష్‌ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్‌గా, కీసర సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న సురేష్‌కూకట్పల్లి సబ్ రిజిస్ట్రార్ అధికారిగా, మారేడుపల్లి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నరేణుక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాజాయింట్ సబ్ రిజిస్ట్రార్ గా, పటాన్ చెరు జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న హనుమంతరావు ఘట్కేసర్ సబ్ రిజిస్ట్రార్ అధికారిగా, వికారాబాద్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న శ్రీకాంత్ మల్కాజిగిరి సబ్ రిజిస్ట్రార్‌గా, చంపాపేట్ సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నాం మధుబాబు మేడ్చల్ మల్కాజిగిరి జాయింట్ సబ్ డిజిటల్ 2 గా, వెయిటింగ్‌లో ఉన్న సీతారాం మేడ్చల్ మల్కాజిగిరి ఏఆర్సీగాబదిలీ అయ్యారు.

# మహిళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభ పెడితే సహించేది లేదు

● మహిళలను గౌరవించే సంప్రదాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి అనుసరించాలి ● ప్రలోభ పెడితే ప్రజలు తిరగబడతారు మాజీ జడ్పీటీసీ అవినాష్ రెడ్డి


రోడ్డుపై ధర్నా చేస్తున్న మాజీ జడ్పీటీసీ అవినాష్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అగస్టు 01): మహిళలను గౌరవించాలనే సంప్రదాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి పాటించడం లేదని పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహిస్తూ తిరగబడిన వారిపై కక్ష సాధింపు ధోరణికి పాల్పడుతున్నారని మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ హోంమంత్రి సబిత ఇంద్రారెడ్డి తదితర మహిళా ఎమ్మెల్యేలపై చేసిన అనుచిత వ్యాఖ్యానాలకు నిరసనగా గురువారం మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి నాయకత్వంలోషాద్‌నగర్- కంది లింక్ హైవేపై బీఆర్ఎస్ ధర్నా చేశారు. భారీగా నిలిచిపోయిన వాహనాలు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ...సీఎం మహిళలను అవమానపరిచేలా వ్యాఖ్యానించడం సబబు


బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

కాదని,సబిత ఇంద్రారెడ్డి తదితరులకు సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలి. సబితా ఇంద్రారెడ్డి లాంటి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు టార్గెట్ చేసి ప్రలోభ పెట్టేందుకు, భయపెట్టి ఎందుకు ప్రయత్నిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీని ఎలాగైనా భూస్థాపితం చేయాలని కుటిలమైన ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని, ఇలాంటి చర్యలపై ప్రజలు తిరగబడతారని అవినాష్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల మనుగడ ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ముంబై- బెంగళూరు లింక్ హైవే పై చేసిన ధర్నాతో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో సీఐ, తదితరులు జోక్యం చేసుకొని బీఆర్ఎస్ శ్రేణులను అదుపులోకి తీసుకొని వదిలివేశారు.... మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి పాటు సహకార సంఘం చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్సింగ్ రావు సీనియర్ నాయకుడు జడల రాజేందర్ గౌడ్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రామ్ మాజీ సర్పంచులు, సహకార సంఘం డైరెక్టర్లు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కోసం అమరుల త్యాగం మరువలేనిది

● ఎస్సీ వర్గీకరణ మంద క్రిష్ణ మాదిగ ఆధ్వర్యంలో సాధించడం సంతోషకరం ● ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు రవికుమార్

నవాబ్‌పేట్,మేజర్ న్యూస్ (ఆగస్టు 01):3
0 సంవత్సరాల ఎస్సి ఏ,బి,సి,డి వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగం మరువలేనిదని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు రవికుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని బస్ స్టేషన్ సమీపంలో ఉన్న మహనీయులు విగ్రహాలకు పూలమాల వేసి అనంతరం వర్గీకరణ కోసం అమరులైన వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పు చారిత్రాత్మక విషయమని అన్నారు. 1994 జూలై 7వ తేదీన ప్రకాశం జిల్లాలోని ఈదురుమళ్ళ గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణకు తొలి బీజం వేశారన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సాధించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పును వెల్లడించిందని .. దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన కులాలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి వారు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు


పాలాభిషేకం చేస్తున్న దృశ్యం.

కిష్టయ్య, చెంద్రయ్య,చంద్రం, నర్సిములు,రాంచంద్రయ్య, సుధాకర్, వెంకటేశం, బద్రి,రాంచందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు గ్రామ నూతన ప్రధానోపాధ్యాయులకు స్వాగతం పలికిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు






దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 01): దోమ మండలపరిధిలోని మోత్కూరు గ్రామంలో నూతనంగా విచ్చేసినటువంటి ప్రధానోపాధ్యాయులకు సన్మానం చేసిన, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు మల్లేష్ కి శాలువాతో కప్పి స్వాగతం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు స్వాగతం పలికారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను బేసిక్స్ మంచిగా నేర్పాలని పాండు కు సూచించారు. అదేవిధంగా ఆరవ తరగతి నుంచి పదవ తరగతి చదువుకునే విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రతి సబ్జెక్టు పైన ప్రత్యేక శ్రద్ధను కేటాయించే విధంగా ఉపాధ్యాయులు సమయాన్ని కేటాయించి తీసుకోవాలని విన్నవించారు. భవిష్యత్తులో విద్యార్థులు, ఉద్యోగస్తులుగా మారాలంటే మోత్కూర్ లో ఉన్నటువంటి ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు పునాదులుగా ఉపయోగపడతాయని తెలిపారు. దీనికి స్పందిస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, తప్పకుండా మా వంతుగా పూర్తిస్థాయిలో విద్యార్థుల అభివృద్ధికై ,సర్వతోముఖాభివృద్ధి కి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ౧5 న్యూస్.వికారాబాద్ జిల్లా రిపోర్టర్ సురేష్. వేటు న్యూస్ శ్రీనివాస్. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సిద్ది శ్రీనివాస్, దండు వెంకటేష్, సిద్ది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు రిజర్వేషన్ కల్పించి న్యాయం చెయ్యాలని వినతి


వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్(ఆగస్టు 01)ః జనాభా ప్రాతిపదికన ముదిరాజుల రిజర్వేషన్ బిసి-డి నుండి బిసి-ఎ గ్రూపుకు మార్చిన జీవో ఎంఎస్ నెంః15 తేదీ 19-02-2009, పునరుద్ధరించి భారత జాతీయ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ-2023 అభయ హస్తం మేనిఫెస్టో, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వాగ్దానం ప్రభుత్వం ద్వారా అమలు చేయుట గురించి దోమ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ పురుషోత్తంకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దోమ మండల ముదిరాజ్ సంఘము ప్రధాన కార్యదర్శి చందు ముదిరాజ్, సంయుక్త కార్యదర్శి సంజీవ్ కుమార్ ముదిరాజ్, గోవర్ధన్ ముదిరాజ్, చంద్రశేఖర్ ముదిరాజ్, యాదయ్య ముదిరాజ్, సత్తయ్య ముదిరాజ్, మోహన్ , వెంకట్రాములు, మహేష్, సాయిలు, కృష్ణ, శ్రీనివాస్, లక్ష్మణ్, అభిరామ్, వెంకటేష్, దశరథ్, వెంకట్‌రాములు, శుభాష్, రాము, పెంటయ్య, ప్రకాష్, నర్సింలు, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ పాలకవర్గం ఏకపక్షంగా 70 మంది సెక్యూరిటీ గార్డులను తొలిగింపుకు నిరసనగా ఏఐటియుసి ధర్నా

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 01) : పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్‌షిప్‌లో ఇరవై ఏళ్ళుగా సెక్యూరిటి గార్డులుగా సేవలందిస్తున్న కార్మికులను తప్పించి అసోసియేషన్ పాలకవర్గం ప్రైవేటు ఏజెన్సిలకు అప్పగించనుండడంతో ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం సెక్యూరిటీ గార్డులకు మద్దతుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కల్లూరి జయచంద్ర, వి.హరినాధ్ రావులు మాట్లాడుతూ ఇన్నాళ్ళు చాలీ చాలని వేతానలతో చెట్టపరంగా ఇవ్వాల్సిన ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించకుండా టౌన్‌షిప్ అసోసియేషన్ ఏకపక్షంగా 70 మంది కార్మికులను విధుల నుండి తప్పించడం ఏమిటని మండిపడ్డారు. సత్వరమే సెక్యూరిటీ గార్డులను చేర్చుకోకుంటే పెద్ద ఎత్తున ఆంధోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసులు, జిల్లా డిప్యూటి సెక్రెటరీ డి.రమేష్, ఘట్‌కేసర్ మండల సిపిఐ కార్యదర్శి లొట్టి ఈశ్వర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గడ్డి మందు విక్రేతలపై కేసు నమోదు



వికారాబాద్,మేజర్‌న్యూస్ (జూలై01) :వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ నిషేధిత గ్లైపోసాట్(గ్లైసిన్ )గడ్డి మందు విక్రయిస్తున్నారనే పక్కా సమాచారంతో గురువారం వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక పోలీస్ అధికారులతో కలసి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో వికారాబాద్ లోని లక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాపులో సుమారు 86,000 రూపాయల విలువైన 135 లీటర్లు, గుల్షాన్ బ్రదర్స్ షాపులో సుమారు 25,000 రూపాయల విలువ గల ప్రభుత్వ నిషేధిత గ్లైపోసాట్ (గ్లైసిన్ )స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి షాపు యజమానులపైన వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ వెంకటేశం తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు హర్షనీయం

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 1):
ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న తరుణంలో సుప్రీం కోర్టు తీర్పు హర్షనీయమని ఎమ్మార్పీస్ సీనియర్ నాయకుడు ఎస్.సోమశేఖర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న మాదిగ దండోరా ఎమ్మార్పీస్ ఉద్యమానికి సుప్రీం కోర్టు తీర్పుతో ఫలితం దక్కిందన్నారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ, ఉద్యమానికి సహకరించిన రాజకీయ పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.